



రవను రోజులు పోయి భుక్తాయాసపు రోజులు వచ్చినవి. పడకకుర్చీలో వాలి తమలపాకులు నెమరవేస్తూ ఈవారము వచ్చిన పత్రికలనుచూస్తున్నాను.

ఇంతలో చంద్రమండలమునకు ప్రయాణమునకు టిక్కట్లు రిజర్వేషను హడావిడిని గురించి వ్రాసిన వివరాలు కంట బడ్డవి. ప్రస్తుతము ఏడుకొండల వాడిని ఎంత సులువుగా దర్శించుకొనగలుగుచున్నామో, అంత సులువుగానే కొలది కాలములో చంద్రయ్య వద్దకు పోవచ్చునట! ఇహముందు పసిపాపలకు అద్దములో, నీళ్లలో, పాలలో చంద్రుణ్ణి చూపనక్కరలేదు. బహుశా మునుపు ఈ కిటుకు తెలుసుకొనే హనుమయ్య సూర్యుడుగారిని కలుసుకున్నారు కాబోలు! చంద్రుడిదగ్గిరకు పోవటానికి ఇప్పుడే రిటర్నుటిక్కట్లు రిజర్వు చేయించుకుంటున్నారట. కొంత మందికి దొరకలేదట. వాటికీ రేషనే! ఇప్పుడు ఈ టిక్కట్లు చాలా ఖరీదట. కొద్ది రోజులలో చౌకయే అవకాశాలున్నవట. కొంపతీసి యుద్ధానికి ముందు దసరా క్రిస్మస్ శెలవులలో దొరికిన సస్తాసి టిక్కట్లలే కారుచౌకవవుకదా?


ఈ టిక్కట్లు అమ్మేవాళ్లకు నేను ఒక సలహా పంపిద్దామనుకుంటున్నాను— నాదివ్యమైన సలహాను తీసుకుంటే అందరికీ శుభము తథ్యము - చంద్రమండలానికి రిటర్ను టిక్కట్లు పెట్టకుండా, వెళ్ళే టిక్కట్లవరకే ఇస్తే మంచిది - అక్కడికి పోయినవాళ్లు అక్కడనే వుండి తిరిగి రాకుండావుండటము ఎందుకైనా మంచిది. ఎందుకైనా మంచిదేమిటి, అసలు అన్నివిధాలా మంచిది-ఇక్కడ జనసంఖ్యాసమస్య, ఆహార సమస్య, గృహ సమస్య, అవలీలగా తేలిపోతవి. రాజకీయవేత్తలకు తలనొప్పి తగ్గుతుంది. చంద్రమండలమునకు వెళ్ళిన వాళ్ళకు అక్కడ అన్ని వసతులూ సమకూరునా లేదాయని మనము ఆలోచింపనక్కరలేదు. అవసరమే ఉపజ్ఞతకు మాతన్నారు (*necessity is the mother of invention*)—మళ్లీ మానవ

శ్రీ డి. ఎస్. రఘురామ్

నాగరిక చరిత్ర వ్రాసేవాళ్లు వ్రాస్తే, చదివేవాళ్లు చదువవచ్చు-క్రొత్త ఫక్కీలో ఈసారి డార్విను సిద్ధాంతము (*Darwin theory*)ని అవలకు తోసి, అరవిందఘోష్ అతీతమైన మేధస్సు (*Super-mind*) ప్రకారము ఆలోచనలు సాగించవచ్చు-

నామట్టుకి నాకు చంద్రమండలానికి పోయేవారికి అక్కడమంచి అవకాశము లుండగలవని గట్టి నమ్మకమున్నది. చక్కగా సరికొత్తపద్ధతిలో సరికొత్త జీవితాలు బాగా ప్లాను వేసుకొని సోషలిస్టు పద్ధతినో, కమ్యూనిస్టు పద్ధతినో లేక ప్లేటో అరిస్టాటలు పద్ధతులలోనో లేక మరి ఏ ఇతరపద్ధతులలోనైన ఆరంభించవచ్చు - అసలు ధనికవర్గము (*Capitalists*) చంద్రమండలమునకు టిక్కెట్లు కొని కమ్యూనిస్టులకు ఉచితముగా బహూకరించితే బాగుంటుంది. వాళ్లు సంఘముమీద చేయదలచుకొన్న పరిశోధనలు (*Experiments*) అన్నీ నిరాటంకముగా చేసుకోవచ్చు - ప్రస్తుతము టిక్కట్లు రిజర్వుచేసుకొన్న వాళ్ళలో చాలామంది వేదాంతకోవిదులు, శాస్త్రవేత్తలు వున్నారట. చంద్రమండలములోమతముగాని మతముఆరంభించవచ్చు. (ఏమతము లేకుండా ప్రకృతుండగలదా?) ఏటము బాంబు, హైడ్రోజన్ బాంబు వగైరాలన్నిటికన్నా ఏదైనా ఇంకా బలముగల బాంబు కనుక్కొని భూగోళముమీదకు వేస్తే, ఈ శని విరగడై పోతుంది; వారికీ పుణ్యముంటుంది (పాపము మాత్రము కాదు.)

చంద్రమండలానికి ప్రయాణముహూర్తము నిర్ణయించటానికి సిద్ధాంతులు కొత్తపంచాంగములు వ్రాయాలి—ఇదివరకు ఉత్తర దక్షిణాలకు తూర్పు పడమరలకు, మొత్తం నాలుగుదిక్కులకు వెళ్లటానికి పంచాంగపు పద్ధతులున్నవి గాని, అంతరిక్షానికి ఎగయటానికిఎట్లా ముహూర్తము నిశ్చయించాలసినది పంచాంగాలు చెప్పటములేదు.



భుక్తాయాసమైతే తగ్గింది. ఎండలు చాలా మెండుగానున్నవి. లేచి ఫాను

(4-వ పే చూడండి)

ేతలూ లెక్కేనటోయ్. అసలాక అచ్చటా ముచ్చటా లేదని నే నఘోరిస్తూం టేనూ!" అన్నది వదిన.

"ఏమో నమ్మా-నువ్వంతా కవిత్వం లాగా, అర్థంకాకుండా మాట్లాడితే మాకేం తెలుస్తుంది? అసలు మా అన్నయ్య నీకేం క్కువ చేశాడో చెప్పవయ్యే."

"ఇదుగో మధూ...పక్కింటి వారి వలు చూశావూ-రోజూ సినిమాకో, క్కుకో, షైరుకో, వెళుతుందా... ..నన్నెన్నడయినా మీ అన్నయ్య టబెట్టుకుని ఎక్కడికైనా తీసు ళ్ళారా?"

ఆమాటలు వినేసరికి నాకు నవ్వాగింది కాదు. "అయినా మనమిద్దరమూ కలిసి ళుతూనేవున్నాంగా వదినా...మా అన్నయ్య కదేమిటో అలవాటులేదు. ఎప్పుడు బయల్దేరినా ఎవరోఒకరు స్నేహితులు వెంట వుంటారయ్యే...అంతేగాని నీమీద ప్రేమలేకనా? నీకోర్కె తీర్చే ఇష్టం లేకనా...నువ్వే చెప్పు వదినా? మాఅన్నయ్య తప్పేముందో!"

"ఇషముంటే స్నేహితు లడ్డువస్తారా ంటోయ్? నువ్వు మరీ గమ్మత్తుగా చెప్పావు. నాలుగురోజుల్నుంచీ బతిమాలు తుంటే సినిమాకు తీసుకువెళ్లరయ్యే..."

"పోనీ మనం వెళ్దాం పద వదినా..."

"నేరానను...ఆయన నన్ను వెంట నుకు తీసుకెళ్లేదాకా సినీమా అనేది ఉడనే చూడను..." అంటూ చరచరా ని వెళ్లిపోయింది...

పాపం! పల్లెటూరిదయినా భర్తతో షికార్లకూ, సినిమాలకూ వెళ్ళాలనే ఆశ! ఎకదో తీరనికోర్కె అయి కూర్చుంది ల్లు...మా అన్నేమో ఇంట్లో ఉన్నం గా, వదినను వదిలి ఉండలేడుగాని, క్కాలెడితే ఆమెను మర్చిపోతాడు. నా, ఆయనకది అలవాటూ, యీమె అలవాటూ అని తెలుసుకొని, ఒకరి కరు అర్థం చేసుకోవాలి. ఒకరి లోపా కరు క్షమించుకోవాలిగాని, యీ రుస లేమిటి?...

ఇదుగో! వంటింట్లో గిన్నెలు వుతున్నాయ్. ఇహ రెండుగోజుల వదినగారి కోపానికి అంతుండదు... వీళ్ళిద్దరిమధ్యా రాయబారాలు నడప నాదుంప తెగుతుంది. ఆవిడమీద , అన్నమీద వదినే లక్షపుల్లింగాలు రు. లక్షదప్పళ్లూ.. పారి యిక వీళ్లిద్దరికీ ముడిపడదేమో చాలా భయం వేస్తుంది నాకు... కేమాపా ఏమిటంటే! మూడో ద్దరూ నాకంటికే కనపడరు.

వాళ్లగదిలో ఆహ్లాదంతా వికవికలూ, పక పకలూనూ...ఆరాత్రి పాయసంవంటతో సర్దాగా భోజనాలవీ చేస్తాము... ★

# భుక్త్వా యాసము

(16-వ పేజీ తరువాయి)

వేసికొనివచ్చి మళ్ళీ కుర్చీలో కుర్చున్నా. ఎండలు పెరిగిపోతున్నవి - ఈ సంగతి మొన్న ఓ ముసలి డాక్టరుగారితో చెప్పితే, ఆయన పరిహాసముగా నవ్వుతూ 'ఆ యేడు కాయేడు పెరుగుతున్నది ఎండలు కాదు, నీవయస్సు. వేడిని తట్టుకోలేక పోతు న్నావు' అన్నాడు. బహుశా ఆయనా ఈ విషయమై ఇదివరకే ఆలోచించి తన వృద్ధాప్యమే ఎండలు పెరిగినట్లు తోచుటకు కారణమని అనుకొన్నాడు కాబోలు- ఆయన సమాధానము నేను నమ్మకపోయినా ఎట్లా వాదించాలసింది తోచక ఊరు కొన్నా. కాని ఈవేళ పత్రికల పుటలు తిప్పుతూ వుండగా రోజు రోజుకీ భూమి వేడెక్కుతున్నదని వ్రాసిన శ్రీ జార్‌మన్ (*Georgeman*) వ్యాసము చూచాను. ఆహా! అయితే మనము ఎప్పటివలే రైటేను. డాక్టరుతో ఈ విషయము సగర్వముగా ఎప్పుడైనా చెప్పుదామని నిశ్చయించు కొన్నాను. వెంటనే తీసి ఆ పత్రిక డ్రాయరులో జాగ్రత్తపరిచాను. (ఈ పుక్రోషమంతా నావయస్సు పెరుగు తున్నదని డాక్టరు గుర్తుచేసినందుకే నను కుంటాన!)-భూమండలపు ఉష్ణము దిన దినానికి పెరుగుతున్నదని శాస్త్రీయంగా రూఢిపరచటమైనదట. కారణాలు చాలా వున్నవట. బొగ్గుపులుసువాయువు ఎక్కువగా వుత్పత్తి అగుట, వృక్షజాలము లన్నీ క్షీణించుట (వనమహోత్సవముల ఆవశ్యకత ఇంక విదితమే) *Radio activity* ఎక్కువగుటచేతనూ ఈ ఉష్ణము అధికమగుచున్నదని పెద్ద పెద్ద శాస్త్రవేత్తల నమ్మకమట. కొలది కాలములో ప్రస్తుతము ఐసుతో కప్పబడ్డ ప్రదేశాలన్నీ నివాస యోగ్యములగునట. త్వరలోనే భూమండలములో మనమునివసించుట అసాధ్యమగునని, అప్పుడు మనము ఇతర గోళాలు ఏవైనా నివాసయోగ్యమాయని వెదుకొక్కవలసి వస్తుందని వ్యాసకర్త వ్రాసినాడు!

చంద్రమండలానికి ఎట్లాగూ వెళ్లే ప్రయత్నంమీదున్నారుకాబట్టి, ఈ భూమండల నివాసులు భూమి అట్టే వేడెక్కకముందే ఆ చంద్రమండలానికి ప్రయాణానికి శుభ ముహూర్తము నిశ్చయించుకుంటే మంచిది. 'శుభస్య శీఘ్రం.' ★

sad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras